క్లుప్తంగా

హరిదాసు..
కొత్త ట్రెండ్ బాసు !



కిర్లంపూడిలో మోడరన్ హరిదాసు

కిర్లంపూడి: ధనుర్మాసం రాకతో నెల రోజులపాటు గ్రామ వీధుల్లో హరిదాసులు సందడి, భక్తి గీతాలతో పండగ వాతావరణం ముందుగానే వచ్చేది. గతంలో తెల్లవారు జామునే భక్తి శ్రద్ధలతో స్నానం చేసి కాషాయ వస్త్రాలు ధరించి ముఖానికి నామాలు, మెడలో పూలదండ ధరించి శిరస్సున అక్షయపాత్ర, భుజంమీద తంబురాను మీటుకుంటూ ఒక చెతితో చిడతలతో తాళం వేస్తూ హరిదాసులు మృధువైన పాటలు ఆలపించేవారు. గజ్జెలు కట్టిన కాళ్లతో పాటకు తగిన నృత్యం చేసేవారు. హరిదాసు సంగీతం విన్నవెంటనే పిల్లలు, ఆ ఇంటి ఇల్లాలు పళ్లెంలో బియ్యం పెట్టుకుని ఇంటి ముంగిట సిద్ధంగా ఉండేవారు. మొకాళ్లపై హరిదాసు నిలబడితే బియ్యం అక్షాయ పాత్రలో వేసేవారు. దానికి బదులుగా హరిదాసు ఆ కుటుంబాన్ని ఆశీర్వదించేవారు. అనంతరం హరిలో రంగ హరి అంటూ...హరిదాసు అక్కడ నుంచి వెళ్లేవారు. తరం మారడంతో ప్రస్తుతం మెడరన్ హరిదాసుల హవా కొనసాగుతోంది. మోటర్ సైకిల్‌పై అక్షయ పాత్ర పెట్టుకుని, సంకీర్తనలు వాయిస్ రికార్డు చేసి మైకుల ద్వారా వినిపిస్తున్నారు. కిర్లంపూడి పుర వీధుల్లో తిరుగుతున్న ఈ హరిదాసు పేరు ఎస్. అప్పారావు. ఆయన తాత, తండ్రి రాంబాబు ధనుర్మాసం సమయంలో కిర్లంపూడి వచ్చి నెలరోజుల పాటు ఉండేవారు.

21 మంది బైండోవర్

గండేపల్లి/జగ్గంపేట: గండేపల్లి, జగ్గంపేట మండలాల పరిధిలోని జూదరులను బైండోవర్ చేసినట్టు సీఐ వైఆర్కే శ్రీనివాస్ తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ గండేపల్లిలో ఐదుగురు, జగ్గంపేటలో ముగ్గురు, కిర్లంపూడి పరిధిలో 13 మందిని పాత కేసుల నేపథ్యంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. కోడి పందేలు, గుండాట, పేకాట, బొమ్మా బొరుసు, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

వ్యక్తిపై చాకుతో దాడి

కొత్తపల్లి: అతి వేగంగా వెళ్లవద్దని చెప్పినందుకు ఓ వ్యక్తిపై మోటారు సైకిలిస్టు చాకుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే. పిఠాపురం మండలం బి.కొత్తూరుకు చెందిన సున్నంశెట్టి వీరాంజనేయులు మంగళవారం రాత్రి మోటార్ సైకిల్‌పై వేగంగా వెళుతున్నాడు. అదే గ్రామానికి చెందిన బేతాళ వెంకన్న కాస్త నెమ్మదిగా వెళ్లాలని మందలించాడు. దీంతో వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో వెంకన్నపై వీరాంజనేయులు చాకుతో దాడి చేశాడు. బాధితుడిని స్థానికులు చికిత్స కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా..వీరిద్దరూ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:

తహసీల్దార్	- 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఏపీఓ	- 70939 98217
ఏపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540
కిర్లంపూడి:	
తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018
మండల వ్యవసాయాధికారి	- 83310 56601
కిర్లంపూడి పశువైద్యాధికారి	- 89580 44698
భూపాలపట్నం పశువైద్యాధికారి	- 95429 08025
వీరవరం పశువైద్యాధికారి	- 89789 41840
హౌసింగ్ ఏఈ	- 70939 30461
ఇంజినీరింగ్ అధికారి	- 97014 77778

మండల అధికారుల నంబర్లు

కోటనందూరు:

తహసీల్దార్	80088 03205
ఎంపీడీఓ	98496 63415
మండల వైద్యాధికారి	76750 32399
వ్యవసాయాధికారి	83310 56617
ఎంఈఓ-1	89856 02864
ఎంఈఓ-2	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	94919 34613
ఎస్సై	94409 00773
వెలుగు ఏపీఎం,	80088 04895
ఉపాధిహామీ ఏపీఓ,	70939 98217

చెరకు సాగు.. కనుమరుగు

- మెట్టలో మచ్చుకైనా కనిపించని చెరకు తోటలు
- మూతపడిన తాండవ సుగర్ ఫ్యాక్టరీ
- ప్రత్యామ్నాయంగా వరినే సాగు చేస్తున్న రైతులు
- ప్రభుత్వం చెరకు సాగును ప్రోత్సహించాలని కోరుతున్న రైతులు



కాకరాపల్లిలో సాగు చేసిన చెరకు (ఫైల్)

కోటనందూరు: మెట్ట ప్రాంత ఆదాయ వనరుగా ఉండే చెరకుసాగు ప్రస్తుతం కనుమరుగైంది. తాండవ సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఒకప్పుడు ఎక్కడ చూసినా చెరకే దర్శనమిచ్చేది. సీజన్ వచ్చిందంటే చెరకు బళ్లతో మెట్ట ప్రాంతమంతా కళకళలాడేది. అలాంటి చెరకు సాగు ఇప్పుడు మచ్చుకు కూడా కనబడడం లేదు. కనీసం దేవుడికి నైవేద్యంగా చెరకుముక్క పెట్టాలన్నా దొరికే పరిస్థితి లేదు. ఈ దుస్థితికి కారణం తాండవ సుగర్ ఫ్యాక్టరీ మూతపడడమే. ఈ ఫ్యాక్టరీలో రాజకీయ జోక్యం పెరిగిపోయి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గత దశాబ్ద కాలంగా మూతపడింది. దీంతో మెట్ట ప్రాంతంలో చెరకు సాగు క్రమంగా కనుమరుగైంది. ఫలితంగా రైతులకు ఖరీఫ్‌లో వరి పంట తరువాత మరో పంట పండించుకునే అవకాశం లేకుండా పోయింది. పాలకులు స్పందించి ఎందరికో అండగా ఉండే తాండవ సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, ఎంతో లాభదాయకంగా ఉండే చెరకు సాగును ప్రోత్సహించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

ఐదు దశాబ్దాల క్రితం ఫ్యాక్టరీ నిర్మాణం

తుని, పాయకరావుపేట సరిహద్దు ప్రాంతంలో సుమారు ఐదు దశాబ్దాల క్రితం తాండవ సుగర్ ఫ్యాక్టరీని నిర్మించారు. ఈ ఫ్యాక్టరీ తుని, ప్రత్తిపాడు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో విస్తరించి ఉంది. ఈ కర్మాగారంలో 13 వేల మంది షేర్ హోల్డర్లు ఉండగా 650 మంది కార్మికులు పని చేసేవారు. సుమారుగా 25 వేల నుంచి 30 వేల ఎకరాల్లో చెరకు సాగు చేసేవారు. ఫ్యాక్టరీ నెలకొల్పిన తొలినాళ్లలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరకూ క్రషింగ్ జరిగేది. కాలక్రమంలో క్రషింగ్ సామర్థ్యం వేల టన్నులకు దిగజారింది. ఆ తరువాత పరిస్థితి మరింత క్షీణిస్తూ చివరకు క్రషింగ్ చేయలేని దయనీయ పరిస్థితికి చేరి మూత పడింది.

గత పాలకుల నిర్లక్ష్యం

రెండు దశాబ్దాలుగా తాండవ చక్కర కర్మాగారం పాలనంతా రాజకీయ నేతల చేతుల్లోకి వెళ్లింది. రాజకీయ నాయకులు రైతు ప్రయోజనాలను పట్టించుకోకుండా తమ అవసరాలకే ప్రాధాన్యమిచ్చారు. దీంతో దశాబ్దాలుగా దేదీప్యమానంగా నడిచిన కర్మాగారం క్రమంగా మసకబారుతూ వచ్చి దశాబ్దం క్రితానికి దివాళా తీసే స్థాయికి చేరింది. గత దశాబ్దానికి ముందే శిథిలావస్థకు చేరిన ఈ కర్మాగారానికి కనీసం మరమ్మతులు కూడా చేయకుండా క్రషింగ్‌ను ఇబ్బందికరంగా మార్చారు. ఫ్యాక్టరీ నిర్వహణ మరింత అధ్వానంగా మారడంతో దొరికినంత దోచేసి చివరకు ఫ్యాక్టరీని దివాళా తీసే స్థితికి దిగజార్చారు.

చెరకుసాగు లాభదాయకం

మెట్ట ప్రాంతంలో చెరకుసాగు లాభదాయకంగా ఉంటుంది. చెరకు సాగుకు పెట్టుబడి తక్కువ. ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకుని నిలబడుతుంది. పెద్దగా కూలీల సమస్య కూడా ఉండదు. రైతుకు పంట నష్టపోతామనే భయం ఉండదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పెట్టుబడికి రెండింతల ఆదాయం వస్తుంది. కాగా వరిసాగు దీనికి పూర్తిగా భిన్నం. ఎకరాకు రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టాలి. కలుపు, కూలీలు, ప్రకృతి విపత్తులు అన్నీ సమస్యలే. దిగుబడి ఇంటికి చేరే వరకూ దినదినగండమే. చివరకు దిగుబడి ఇంటికి చేరినా పెట్టుబడి డబ్బులే వస్తున్నాయి.

ఒకే పంటతో భూమి నిస్సారం

మెట్టలో చెరకుసాగు లేకపోవడంతో కేవలం వరి మాత్రమే సాగు చేస్తున్నారు. చెరకుకు పెద్దగా తెగుళ్ల బెడద ఉండదు. కాబట్టి పురుగు మందులు పిచికారి చేయాల్సిన అవసరమూ ఉండదు. వరికి తెగుళ్ల బెడద ఎక్కువ. వాటి నివారణకు తరచూ క్రిమిసంహారక మందులు వినియోగించాల్సిన పరిస్థితి. మందుల ప్రభావానికి ఏటా నిస్సారమైపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇది భవిష్యత్ తరానికి ప్రమాదభరితంగా మారే అవకాశం ఉంది.

రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి



వరిసాగుతో రైతుకు పెద్దగా కలిసొచ్చేది ఉండదు. సాగు ఆద్యంతం అన్నీ సమస్యలే. చివరికి పైసా ఆదాయం వచ్చే పరిస్థితి లేదు. చెరకుకు పెట్టుబడి తక్కువ. పెద్దగా ఇబ్బంది ఉండదు. మంచి ఆదాయం వస్తుంది. గతంలో మాదిరిగా రాయితీలు ఇచ్చి ప్రభుత్వం చెరకు సాగును ప్రోత్సహించాలి. మెట్ట ప్రాంత రైతుకు ప్రభుత్వం అండగా నిలబడాలి.

కరక అప్పలనాయుడు,
రైతు, కేఈ చిన్నయ్యపాలెం

సుగర్ ఫ్యాక్టరీని తెరవాలి



సుమారు పదేళ్లగా మూతపడిన తాండవ సుగర్ ఫ్యాక్టరీని తెరవాలి. వేల సంఖ్యలో రైతులు, వందలాది కార్మికులకు ఆసరాగా ఉండే ఫ్యాక్టరీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పాలకులు, అధికారులు కృషి చేయాలి. ఫ్యాక్టరీ ప్రారంభమైతే మెట్ట ప్రాంత రైతాంగానికి ఆర్థికంగా భరోసా లభిస్తుంది.

యల్లపు రామసూర్య సత్యన్నారాయణ,
రైతు, బొద్దవరం

1200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం విస్తృతంగా దాడులు నిర్వహించినట్టు స్థానిక ఎక్సైజ్ సీఐ పి.శివ ప్రసాద్ తెలిపారు. శంఖవరం మండలం మండపం గ్రామంలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించి, సారా తయారీకి సిద్ధం చేసిన 1,200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటపు ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో స్థానిక ఎక్సైజ్ ఎస్సై పున్నం వంశీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

గోకవరం: భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి రాజనీతిజ్ఞుడని, ప్రజాజీవితంలోకి వచ్చేవారు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. గోకవరానికి చెందిన విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌రావు బుధవారం బీజేపీలో చేరారు. స్థానిక సీఎండీ లేఅవుట్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆయన తన అనుచరులు, రామసేన సభ్యులు, అభిమానులతో కలిసి బీజేపీలో చేరారు. వీరికి పురందేశ్వరి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తొలుత మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైజాగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చినుకు..అన్నదాత గుండెల్లో వణుకు



ఉత్తరకంచిలో ఒబ్బిడి చేసిన ధాన్యంపై కప్పిన టార్పాలిన్

ప్రత్తిపాడు రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా వాతావరణం మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి పలు గ్రామాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మండలంలో 4,500 ఎకరాల్లో వరి సాగు చేయగా 70 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. వాతావరణంలో మార్పు చోటు చేసుకోవడంతో పనలపై ఉన్న వరి పంటను కుప్పలుగా వేశారు. మెషీన్లతో ఒబ్బిడి చేసిన ధాన్యాన్ని టార్పాలిన్లు, బరకాల్లో భద్రపరిచారు. తుపాను ప్రభావంతో భారీ గాలులు వీచి, వర్షాలు కురిస్తే కోత దశకు వచ్చిన పంటకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వీస్తున్న చిన్నపాటి ఈదురు గాలులు, వర్షాలకు కొంత మేర వరి పంట నేలకొరిగింది. తుపాను బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వ్యవసాయశాఖ అధికారులు వివరించి రైతులను అప్రమత్తం చేస్తున్నారు.



ఒమ్మంగిలో భద్రపర్చిన అపరాల పంట

ఆదర్శప్రాయుడు వాజ్‌పేయి

- ఘనంగా మాజీ ప్రధాని జయంతి
- ఆయన సేవలను కొనియాడిన నేతలు

ప్రత్తిపాడు: స్థానిక నంది సెంటర్‌లో బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహరీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శింగిలిదేవి సత్తిరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులు జి.రాజబాబు, ఇంటి బాబూరావు, రాజా కింగ్‌బాబు రాజు, మేకల కుమారి తదితరులు పాల్గొన్నారు.

యర్రవరంలో...

ఏలేశ్వరం: భారత రత్న,మాజీ ప్రధాన మంత్రి అటర్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు యర్రవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు సుపరిపాలన దినోత్సవంలో భాగంగా బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కురాకుల రాజా ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ మాజీప్రధాని వాజ్‌పేయి హయాంలో దేశం ప్రగతిపథంలో పయనించిందన్నారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు జాతీయరహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. వాజ్‌పేయి ఆశయాలను పార్టీశ్రేణులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊటా వీరబాబు, పతివాడ వెంకటేశ్వరావు, గొడుగు నల్లబ్బాయి, తోట వీరమహేశ్వరరావు, రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

తుని: భారతరత్న, మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి జయంతి వేడుకలు తునిలో బుధవారం ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ సీనియర్ నాయకుడు చక్రవర్తుల శ్రీనివాస్, తుని పట్టణశాఖ ఉపాధ్యక్షుడు జి.వేణుగోపాల స్వామి, ప్రగడ ఈ శ్వరరావు, సత్యనారాయణ, బాలరాజు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



యర్రవరంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



తునిలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

లోక రక్షకుడు ఉదయించిన వేళ

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు



విద్యుత్ దీపాల వెలుగులో కిర్లంపూడి ఎస్ఎంఎం చర్చి

ఏలేశ్వరం: ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో బుధవారం కన్నులపండువగా జరిగాయి. గ్రామాలు, పట్టణాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి క్రైస్తవులు చర్చిల్లో, ఇళ్ల వద్ద క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి బంధువులు, స్నేహితులకు కేక్‌లు, స్వీట్లు పంచిపెట్టారు. ఏలేశ్వరం పట్టణంలోని లూథరన్, ఆర్‌సీఎం చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వైఆర్‌పీ రోడ్డులోని లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక సాయినగర్‌లోని పరిశుద్ధ మందిరంలో పాస్టర్ ఎలైజా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. లింగంపర్తి, సిరిపురం తదితర గ్రామాల్లోని లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

తుని: ప్రేమకు ప్రతి రూపమైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు బుధవారం తుని నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి క్రైస్తవులు ప్రార్థన మందిరాల్లో సంబరాలు జరిపారు. తుని జీఎన్‌టీ రోడ్డు ఎస్ఎంబీ చర్చిలో వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలన్నారు. చర్చి ప్రతినిధులు కోరిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. తుని పట్టణం వీరవరపుపేట, రామకృష్ణా కాలనీలోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు యనమల కృష్ణుడు పాల్గొన్నారు. సంఘ కాపరులు, సభ్యులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చర్చిలో సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

తుని రూరల్: మండలంలోని క్రైస్తవులు బుధవారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిపారు. హంసవరం, తేటగుంట, లోవకొత్తూరు, టి.తిమ్మాపురం, హెచ్.కొత్తూరు, ఎస్.అన్నవరం, ఎన్.సూరవరం, ఎన్ఎస్‌వీ నగరం, కుమ్మరిలోవ, రాపాక, రేఖవానిపాలెం, డి.పోలవరం, కొలిమేరు, మర్లపాడు, గవరపేట, దొండవాక, తదితర గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హంసవరం ఆర్‌సీఎం చర్చిను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ప్రత్తిపాడు: మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్తిపాడులోని హోప్ ఇంటర్‌నేషనల్ చర్చి, ఆర్‌సీఎం చర్చి, ఎల్ఎఫ్‌టీఎల్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్తిపాడు సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచమంతా శాంతి సౌఖ్యాలతో నిండి ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ క్రీస్తు బోధనలు అనుసరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, సంఘ ప్రతినిధులు గుడాల సుందర్రావు, కె.సంజీవరావు, ఇంజనీర్ బి.మోహన్ క్రీస్తు సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మాజీ సర్పంచ్ మూరా సత్యనారాయణ వరప్రసాద్ (చంటి), యాళ్ల జగదీష్, పోలిశెట్టి కుంబ్లే, మదినే దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం: మండలవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శంఖవరం, కత్తిపూడి, జి.కొత్తపల్లి, మండపం, నెల్లిపూడి గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు ఆట, పాటలతో సందడి చేశారు. చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. క్రైస్తవులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

గోకవరం: క్రిస్మస్‌ను పురస్కరించుకుని స్థానిక సెయింట్‌జాన్స్ లూథరన్ చర్చిలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘకాపరి వి.జాషువ క్రీస్తు సందేశాన్ని అందించారు. రంపయర్రంపాలెంలోని సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి, కృష్ణునిపాలెంలోని ఈహెచ్‌హెచ్ చర్చి, తంటికొండ, కొత్తపల్లి, కామరాజుపేట, అచ్యుతాపురం, గాదెలపాలెం, ఇటికాయలపల్లి తదితర గ్రామాల్లోని చర్చిలోల్ మంగళవారం అర్ధరాత్రి వరకు క్రీస్తు రాక కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యూత్ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కిర్లంపూడి: స్థానిక ఎస్ఎంఎం చర్చిలో పాస్టర్ టీడీ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి సభ్యులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. చిన్నారులు, పెద్దలు క్రైస్తవ సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. చిన్నారులు వేసిన నాటికలు అందరినీ అలరించాయి.

రౌతులపూడి: మండలవ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అన్ని చర్చిల్లో క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు దైవ సేవకులు క్రీస్తు సందేశాన్ని అందించారు. విశ్వాసుల జీవితాల్లో వెలుగులు నింపేందకుగాను కొవ్వొత్తులతో ప్రార్థనలు చేశారు. పలు చర్చిల్లో వృద్ధులు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు.



విద్యుత్ కాంతుల వెలుగులో కత్తిపూడి ఆర్‌సీఎం చర్చి



ఏలేశ్వరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



తుని క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేత యనమల కృష్ణుడు



ప్రత్తిపాడు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



తుని స్కాట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ యనమల దివ్య



రాఘవపట్నం చర్చిలో కొవ్వొత్తులతో ప్రార్థనలు



గోకవరం సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు